అద్దాల్లాంటి రోడ్లా..అవెక్కడ..?

- గుంతల రోడ్లు..ప్రయాణానికి పాట్లు
- నరకప్రాయంగా ప్రయాణం
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం


గుంతలమయంగా ఉన్న తూర్పుకోడిగుడ్లపాడు రోడ్డు

పామూరు:

సంక్రాంతి నాటికి రోడ్లను అద్దాల్లా తీర్చిదిద్దుతామని గత ఏడాది సీఎం చంద్రబాబు ప్రకటించారు. సంక్రాంతి దాటి 8 నెలలు దాటినా కనీసం అధ్వాన రోడ్లకు తట్ట మట్టి పోసే వారే కరువయ్యారు. మండలంలోని పలు రహదారులు అధ్వానంగా తయారై ప్రయాణం నరకప్రాయాన్ని తలపిస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు దాటినా రోడ్ల అభివృద్ధిపై పట్టించుకున్న దాఖలాలు లేవు. పామూరు సమీపంలోని 565 జాతీయ రహదారి సైతం పలుచోట్ల గుంతలుగా ఉండటంతో వాహనదారుల ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. కొన్ని చోట్ల జాతీయ రహదారి కుంగి కాల్వలను పోలి ఉంది. పామూరు నుంచి మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడురోడ్డు గుంతలతో మరీ అధ్వాన్నంగా ఉంది. ఈ రోడ్డు నుంచి పామూరుకు నిత్యం పాఠశాలలకు, కళాశాలలకు, ఉపాధి నిమిత్తం వివిధ పనుల నిమిత్తం నిత్యం తూర్పు కోడిగుడ్లపాడు, పోతవరం, జంగాలపల్లె గ్రామాల నుంచి ఆటోల్లో, పాఠశాల వ్యాన్‌లలో రాకపోకలు సాగిస్తుంటారు. పోతవరం జంక్షన్‌వద్ద రోడ్డు మరీ అధ్వానంగా ఉంది. పామూరు నుంచి సీఎస్‌పురంకు వెళ్లే రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్, డీవీపాలెం, కొత్తపల్లె సమీపంలో గుంతలయంతో ఉండి నిత్యం ప్రమాదాలకు నెలవుగా మారింది. మండలంలోని వెంకటాపురం సమీపంలో పామూరు, సీఎస్‌పురం రహదారి కంపకర్ర చెట్లతో సగంరోడ్డుకు నిండటంతో రాత్రిళ్లు ప్రయాణం ప్రమాదంగా మారుతోంది. ఈ రోడ్డులో ముందే రోడ్డు సరిగ్గా లేకపోవడంతో అడవిపందులు, పశువులు రాత్రివేళల్లో రోడ్డుపైకి వస్తుండటంతో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పామూరు నుంచి కందుకూరుకు వెళ్లే రోడ్డు స్థానిక సీహెచ్‌సీ వైద్యశాల వద్ద గుంతలతో ప్రమాదంగా ఉంది. ఈ రోడ్డు నుంచే 565 జాతీయ రహదారి నుంచి 167బీ జాతీయ రహదారికి నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తాయి. దీనికితోడు 565 జాతీయ రహదారిసైతం పలుచోట్ల గుంతలు, కుండిపోయి కాల్వల్లాగా ఉండటంతో వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోవాళాలు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణం రోడ్లకు మరమ్మతులు చేసి వాహనదారులు, పాదచారులు, ప్రయాణికుల కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి:



పామూరు నుంచి కోడిగుడ్లపాడు, సీఎస్‌పురం, కందుకూరు రోడ్డువైపు వెళ్లే రోడ్లు గుంతలతో ఉండగా ప్రయాణం కష్టంగా ఉంటోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కనీస మరమ్మతులైనా చేపట్టి ప్రజల కష్టాలు తీర్చాలి.

గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పామూరు


పోతవరం జంక్షన్ సమీపంలో అధ్వానంగా ఉన్న రోడ్డు


పామూరు సీహెచ్‌సీ సమీపంలో గుంతలతో ఉన్న కందుకూరు రోడ్డు


వెంకటాపురంవద్ద మూసుకుపోయిన పామూరు, సీఎస్‌పురం రోడ్డు


పామూరు సబ్‌స్టేషన్‌వద్ద గుంతలతో ఉన్న సీఎస్‌పురం రోడ్డు

క్లుప్తంగా

వైభవంగా ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట


తూర్పు కట్టకిందపల్లెలో ఆంజనేయ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న భక్తులు

పామూరు: మండలంలోని తూర్పు కట్టకిందపల్లెలో ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం బుధవారం అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత గణపతిపూజ, పుణ్యాహవచనం, గర్తరిపూజ, పుష్పాదివాసం, శయ్యాదివాసం, ధాన్యాదివాసం నిర్వహించారు. అనంతరం స్వామి మూల విగ్రహమూర్తిని శాస్త్రోక్తంగా ప్రతిష్ట చేశారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతిష్ట సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు.

మహనీయులను స్మరించుకోవాలి


మాట్లాడుతున్న చైర్మన్ గఫార్, పక్కన కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

కనిగిరిరూరల్: స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న మహనీయుల, సమరయోధుల కీర్తిని, స్ఫూర్తిని స్మరించుకునేందుకే ప్రభుత్వం ఆజాదీకా అమృత్ ఉత్సవ కార్యక్రమం చేపట్టిందని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పురపాలక శాఖ ఆధ్వర్యంలో బుధవారం 200 అడుగుల జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సమరయోధులు, అమరవీరులు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. జాతీయ గర్వం, ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేయడమే హర్ ఘర్ తిరంగ కార్యక్రమమని తెలిపారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, ప్రజలంతా తమ దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు పిల్లి రమణారెడ్డి, ఆర్‌ఐ ప్రదీప్, కౌన్సిలర్ తమ్మినేని సుజాత, నాయకులు పులి శ్రీను, పోలీస్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న అధికారులు

సింగరాయకొండ: కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, కంపెనీ యాజమాన్యాల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకాన్ని రూపొందించిందని ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కార్యాలయ జిల్లా అసిస్టెంట్ ప్రావిడెంట్ కమీషనర్ పి.గోపాల్‌సింగ్ అన్నారు. పెరల్ డిస్టిలరీ కంపెనీలో బుధవారం ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకంపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈపీఎఫ్ఓ కార్యాలయం సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 101 మంది ఎంపిక


జాబ్‌మేళాలో ఎంపికైన యువతీయువకులు

సింగరాయకొండ: స్థానిక ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాబ్‌మేళాలో 101 మందిని ఎంపిక చేసినట్లు సంస్థ అధికారి జె. రవితేజ ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాలో 22 కంపెనీలు, 252 మంది నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొన్నారన్నారు.

బత్తాయి రైతులు అప్రమత్తంగా ఉండాలి


బత్తాయి తోటను పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖ అధికారి కుసుమ

పీసీపల్లి: వర్షాకాలంలో పండ్ల తోటల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉద్యనవన శాఖాధికారి కుసుమ అన్నారు. మండల పరిధిలోని కోదండరామపురంలో బత్తాయి తోటలను ఉద్యానశాఖాధికారి కుసుమ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం బోర్డో మిశ్రమాన్ని పిచికారీ చేయాలని సూచించారు. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారీ చేయాలన్నారు. కాండం మొదల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి చెప్పారు. బత్తాయి, నిమ్మ పంటలో సస్యరక్షణ చేయడం వల్ల పంటలను కాపాడుకోవచ్చన్నారు. వయస్సు మళ్లిన తోటల పునరుద్ధరణలో భాగంగా మామిడి, నిమ్మ, బత్తాయి తోటలకు రూ.24 వేల రాయితీ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న రైతులు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. వ్యవసాయ సహాయకుడు మల్లికార్జునరావు, రైతులు పాల్గొన్నారు.

వేలంలో రూ. 1.38 లక్షల ఆదాయం


వేలం వేసిన మోటార్ సైకిళ్లు

సింగరాయకొండ: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వీర్య స్థితిలో ఉన్న 48 మోటార్‌సైకిళ్లకు బుధవారం తహసీల్దార్ పుల్లారావు ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం మోటార్‌సైకిళ్లను వేలం వేయగా రూ.1,38,575 ఆదాయం వచ్చినట్లు ఎస్సై బి.మహేంద్ర తెలిపారు. వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ట్రెజరీకి తహశీల్దార్ పుల్లారావు జమ చేసినట్లు ఎస్సై మహేంద్ర వివరించారు. ఏఎస్సై షేక్ మహబూబ్ బేగ్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను కలిసిన బన్నీ దంపతులు


వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జ్ఞాపికను అందచేస్తున్న వైఎం ప్రసాద్‌రెడ్డి దంపతులు

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ), ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి దంపతులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డికి ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి రాఖీ కట్టి, స్వీట్ తినిపించగా.. పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి వెంట వై రాఘవేంద్రారెడ్డి, పులి రమేష్‌రెడ్డి ఉన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి


వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు

కనిగిరిరూరల్: ఒంగోలులో ఈనెల 20 నుంచి 25వ తేది వరకు జరిగే సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ అనుబంధ సంఘ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నియోజకవర్గ నాయకురాలు కాకర్ల శ్రీదేవి అన్నారు. స్థానిక దరిశి చెంచయ్య భవన్‌లో బుధవారం ఉస్తేల కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహాసభల సందర్భంగా ఒంగోలులో 30 వేల మందితో భారీ ప్రదర్శన, 100 డప్పులు, వెయ్యి గొంతులతో ఒంగోలుపట్టణ పురవీధుల్లో నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు. రాష్ట్ర నలుమూల నుంచి అన్ని వర్గాల వారు అధిక సంఖ్యలో హాజరవుతున్నట్లు చెప్పారు. కనిగిరి ప్రాంతం నుంచి పార్టీ శ్రేణులు, కార్మిక, కర్షక, రైతు, కూలీ, శ్రామిక, యువజన, విద్యార్థి అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తొలుత వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి, అనంతరం కరపత్ర ప్రచారం చేశారు. అంగన్‌వాడీ యూనియన్ వర్కర్స అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మానస, దీపిక, జులేఖా, వివిధ సంఘాల నాయకులు దాసరి సునీత, రామనబోయిన అంజమ్మ, ఎస్‌కే బషీరా, ఎస్‌కే బీబీ తదితరులు పాల్గొన్నారు.

ఆగి సాగిన పొగాకు వేలం

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో వేలాన్ని రైతులు బుధవారం అడ్డుకున్నారు. పొందూరు రైతులు వేలానికి తీసుకురాగా కనిష్ట ధర రూ.140 పలికింది. దీనికి తోడు అధిక సంఖ్యలో బేళ్లను తిరస్కరించడంతో రైతులు వేలాన్ని అడ్డుకున్నారు. వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు రైతులు, పొగాకు కంపెనీ బయర్లతో చర్చల అనంతరం సరైన ధరలు అందిస్తామని నోబిడ్లు తగ్గిస్తామని హామీ ఇవ్వడంతో రెండు గంటల అనంతరం వేలం ప్రక్రియ నిర్వహించారు. వేలానికి 832 బేళ్లు రాగా 603 బేళ్లను కొనుగోలు చేసి 229 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.281, కనిష్ట ధర రూ.140, సరాసరి ధర రూ.197.66 పలికింది. వేలంలో 39 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

మళ్లీ తిరస్కరణే..

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో పదో రౌండ్ వేలంలోనూ వ్యాపారులు కేవలం నంబర్ బేళ్లను మాత్రమే కొనుగోలు చేశారని, లో గ్రేడ్ బేళ్లను తిరస్కరించారని రైతులు వాపోయారు. క్లస్టర్ పరిధిలోని జువ్విగుంట, అయ్యావారిపాలెం, జాళ్లపాలెం, పీరాపురం, తంగెళ్ల గ్రామాలకు చెందిన రైతులు 1071 బేళ్లను వేలానికి తీసుకొచ్చారు. వాటిలో 446 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. అందులో 625 బేళ్లు కొనుగోలయ్యాయి. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ట ధర కేజీ రూ.140, సరాసరి కేజీ రూ.235.43 గా నమోదైంది.

రైతులు పంట నమోదు చేయించుకోవాలి


చౌటపాలెంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ రాము

పొన్నలూరు: ఖరీఫ్‌లో సాగు చేసే పంటల వివరాలను రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేయించుకోవాలని ఏఓ రాము అన్నారు. మండలంలోని చౌటపాలెం, పైరెడ్డిపాలెంలో బుధవారం పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు ఉద్యాన పంటలైన మామిడి, జామ, సపోట, నిమ్మ, దానిమ్మ వంటి పంటలను సాగు చేయడానికి 90 శాతం రాయితీ కల్పిస్తారన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సాగు చేసే పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. వరి పంట ఎకరానికి రూ.860, కంది రూ.430, సజ్జ రూ.156, మినుము రూ.205, నువ్వులు రూ. 180, యర్ర మిరపకు రూ.4500 ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు 7 శాతం వడ్డీతో రూ.2 లక్షల వరకు బ్యాంకు రుణం మంజూరు చేస్తారని పశువైద్యాధికారి శివరామకృష్ణ అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సుష్మ, రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై దృష్టి సారించండి


మాట్లాడుతున్న డీఎస్పీ సాయి ఈశ్వర్‌యశ్వంత్

పామూరు: పెండింగ్ కేసుల పరిష్కారం, నేర నియంత్రణపై సీఐలు, ఎస్సైలు ప్రత్యేక దృష్టి సారించాలని కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం కనిగిరి సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లకు సంబంధించి క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నేరాల నివారణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, యూఐ కేసుల లిక్విడేషన్‌పై సమీక్షించారు. ప్రజల భద్రతకోసం స్పష్టమైన పోలీసింగ్, వేగవంతమైన దర్యాప్తు, నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. మైనర్లు వాహనాలు నడపకుండా చూడాలని, వాహనదారులు నియమ నిబంధనలు అనుసరించేలా చూడాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, బాలికలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఐ, ఎస్సైలకు సూచించారు. పామూరు సీఐ ఎం భీమానాయక్, కనిగిరి, కొండపి సీఐలు, ఎస్సైలు పామూరు టి.కిషోర్‌బాబు, సీఎస్ పురం వెంకటేశ్వరనాయక్, కనిగిరి, కొండపి సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

టంగుటూరు: పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమేష్ అన్నారు. ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఎనిమిదో మహాసభ బుధవారం టంగుటూరు యూటీఎఫ్ కార్యాలయంలో గర్నపూడి అబ్రహం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గమని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాము, ఇత్తడి ధనమ్మ, పి.శ్రీను, ఎన్ ఎలీషా దాచురి, ప్రకాశం కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

లింగారెడ్డిపల్లిలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు


ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు


పూజల్లో పాల్గొన్న భక్తులు

కనిగిరిరూరల్: లింగారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, పరివార దేవతా ప్రతిష్టా మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ నెల 10 తేదీ నుంచి 14వ తేదీ గురువారం వరకు 5 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా బుధవారం విశిష్ట పూజలు చేశారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాసన, మూల మంత్ర హోమం, పునః పూజ, మూర్తి హోమం, శాంతిహోమం, దిశా హోమం, కళాహోమం, మూలమంత్ర హోమాలు భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో చేశారు. ఆలయ కమిటీ, గ్రామ పెద్దల పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డయాలసిస్ కేంద్రం తనిఖీ

కనిగిరిరూరల్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రంను మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ కిడ్నీ, డయాలసిస్ పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెంకటేష్, నజీర్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కందుకూరు రూరల్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రిన్సిపాల్ ఎస్‌కే.నాగూర్ వలి అన్నారు. స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు
పామూరు శాఖ, పామూరు మండలం.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టుపెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపిన వారు తమబాకీలను చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గడిచినందున సదరు బంగారు నగలు ది. 28-08-2025 గురువారం సాయంత్రం 4.00గం॥లకు పామూరు శాఖ ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచిన వారు ది. 28-08-2025 గురువారం మధ్యాహ్నం 03.00గం॥లోపు రూ. 20,000/- లు ధరావత్తుగా చెల్లించవలెను. ఎట్టికారణము చూపకనే వేలము రద్దు చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా, బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును.

క్రమ సం.	ఖాతానెం	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	తూకం గ్రా.లలో
1.	91167486582	నల్లబోతుల దేసింగరాజు తండ్రి వెంకటేశ్వర్లు పామూరు గ్రామం&మండలం, ప్రకాశం జిల్లా.	5.90
2.	91180795081	షేక్ రుసుమ్ నాయబ్ రసూల్ తండ్రి రుసుమ్ నబీపి ఖాజావలి, చెన్నకేశవ నగర్, పామూరు గ్రామం&మండలం, ప్రకాశం జిల్లా.	5.90

సం/- చీఫ్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, పామూరు శాఖ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
NKRM జూనియర్ కాలేజ్ బ్రాంచ్, కర్నూలు రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002. ఫోన్ : 77024 44508

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూలు 8 ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible] "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 29.08.2025న ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా [illegible]

ఇ-వేలం తేది & సమయం: 29.08.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1. [illegible] 1) M/s. [illegible] 2) [illegible] 7-7. [illegible] ఆం.ప్ర-523212.
డిమాండ్ నోటీసు తేది : 11.11.2024. స్వాధీనత నోటీసు తేది: 21.01.2025
బకాయి మొత్తం: రూ. 27,21,169/- [illegible]
స్థిరాస్తి వివరములు : [illegible] సర్వే నెం.184/1 [illegible] 1936 [illegible] నెం.1361/2021 తేది.25.03.2021 [illegible]
(లాటిట్యూడ్: 15.37278 & లాంగిట్యూడ్: 79.81996)
రిజర్వు ధర: రూ. 59,82,000/ ధరావత్తు: రూ.5,98,200/ బిడ్ పెంపుదల: రూ. 59,820/

2. [illegible] 1) M/s. [illegible] 37-1-404/8C1, [illegible] ఒంగోలు. ప్రకాశం జిల్లా. ఆంధ్రప్రదేశ్-523001. 2) [illegible] ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-523183. 3) [illegible] 4-12, [illegible] ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523156.
డిమాండ్ నోటీసు తేది : 01.08.2024. స్వాధీనత నోటీసు తేది: 02.11.2024
బకాయి మొత్తం: రూ. 67,24,115/- [illegible]
స్థిరాస్తుల వివరములు : ఆస్తి-1 : [illegible]
(లాటిట్యూడ్: 15.53892N & లాంగిట్యూడ్: 80.05600E)
రిజర్వు ధర: రూ. 10,13,000/- ధరావత్తు: రూ.1,01,300/- బిడ్ పెంపుదల: రూ. 10,130/-
ఆస్తి-2 : [illegible]
(లాటిట్యూడ్: 15.53708N & లాంగిట్యూడ్: 80.06420E)
రిజర్వు ధర: రూ. 10,80,000/ ధరావత్తు: రూ.1,08,000/ బిడ్ పెంపుదల: రూ. 10,800/
ఆస్తి-3 : [illegible] (లాటిట్యూడ్: 15.53368N & లాంగిట్యూడ్: 80.06043E)
రిజర్వు ధర: రూ. 14,83,000/- ధరావత్తు: రూ.1,48,300/- బిడ్ పెంపుదల: రూ. 14,830/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "న్యూ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 11.08.2025
స్థలం: ఒంగోలు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, NKRM జూనియర్ కాలేజ్ బ్రాంచ్, ఒంగోలు